UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002
ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763
Shaik Sabjee
9440016343
P. Babu Reddy
9490300650

ప్రచురణార్థం

తేది : 04.04.2020

# కరోనా నియంత్రణ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనండి - యుటియఫ్

లాక్‌డౌన్ సందర్భంగా జీవనభృతి కోల్పోయిన పేదలకు, అసంఘటిత రంగ కార్మికులకు, వలస కూలీలకు సహాయ కార్యక్రమాలు చేపట్టామని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అన్ని జిల్లాల్లో అన్ని మండల, పట్టణ శాఖలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ రోజు (04.04.2020) విజయవాడ నగరంలో భానునగర్ ప్రాంతంలో రెండు వందల మంది పేదలకు ఆహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యుటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు అందరూ ఆరోగ్యపరంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ కరోనా నియంత్రణ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి వారి సతీమణి పి.సుప్రజ, యుటియఫ్ రాష్ట్రకార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్, విజయవాడ సిటీ ప్రధానకార్యదర్శి వి.కొండలరావు, విజయవాడ రూరల్ ప్రధానకార్యదర్శి ఎం.రత్నకమల్‌బాబు, సీనియర్ కార్యకర్త ఎ.గోపాలకృష్ణ, గుంటూరు జిల్లా కార్యదర్శి కె.రవిచంద్రశేఖర్, యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం కంప్యూటర్ ఇన్‌చార్జ్ బి.శిరీష్‌బాబు వారి సతీమణి పి.రమాదేవి, సిఐటియు నాయకులు మాధవలు పాల్గొన్నారు.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి